W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

5-4-2025





## బీసీలకు 42% రిజర్వేషన్

- ఖమ్మం జిల్లాలో అభినందన సభకు సన్నాహాలు
- ఓబీసీ నాయకుల సమ్మేళనంతో కార్యాచరణకు శ్రీకారం
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్

03



### అరకేజీ ధాన్యం తరుగు తీసినా

## జైలుకు పంపిస్తాం

- శ్రీరామనవమి తరువాత ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం
- రాబోయే వారం రోజులలో పేదలకు రేషన్ కార్డులు మంజూరు
- రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి

02



04

# రామయ్య కళ్యాణానికి సర్వం సిద్ధం

## ముఖ్యమంత్రి వస్తున్నారు

- భక్తులు మెచ్చేలా ఏర్పాట్లు
- సమన్వయంతో పనిచేయాలి
- మంత్రి తుమ్మల నాగేశ్వరావు



భద్రాచలం మహా

అయోధ్యలో వెలసిన రాముడు కంటే దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో రాముడు నడయాడిన ప్రాంతం భారతదేశానికి తలమాని కమని అటువంటి రాముడి కళ్యాణానికి దేశ విదేశాల నుంచి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు ఆదేశించారు.



## నేడు భద్రాద్రికి పవన్ కళ్యాణ్

### శ్రీరామనవమికి ఎపి డిప్యూటీ సీఎం

భద్రాచలం, మహా : ఎపి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భద్రాద్రి పర్యటన షెడ్యూల్ ఖరారైనట్లు తెలిసింది. శ్రీరామ నవమి వేడుకలకు పవర్ స్టార్ హాజరుకాబోతున్నారు. ఈమేరకు అధికారిక షెడ్యూల్ రిలీజైంది. శనివారం మధ్యాహ్నం హైదరాబాద్ లో బయలుదేరి సాయంత్రం 6 గంటల కు భద్రాచలం చేరుకుంటారు. ఆదివారం శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొంటారు.



# అరకేజీ ధాన్యం తరుగు తీసినా జైలుకు పంపిస్తాం

**నేలకొండపల్లి, ఏప్రిల్ 4 మహా:** రాష్ట్రంలో మిల్లర్లు రైతుల వద్ద ధాన్యం కటింగ్ పెడితే చట్టప రమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాసరెడ్డి అధికారుల ను ఆదేశించారు. మండలం లోని కట్టుకాచారం లో బీటీ రోడ్డు కు శంఖుస్థాపన చేశారు. బోదులబండ లో ధాన్యం కొనుగోలు కేంద్రంను, అనంతనగర్‌లో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో ఆయన మాట్లాడారు...రాష్ట్ర వ్యాప్తంగా రైతుల విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని సూచించారు. మిల్లర్లు రైతుల వద్ద అరకేజీ ధాన్యం తరుగు తీసినా జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. పేదల సమస్యలు పరిష్కారం కోసం

**శ్రీరామనవమి తరువాత ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం**

**రాబోయే వారం రోజులలో పేదలకు రేషన్ కార్డులు మంజూరు**

**రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి**

ఇందిరమ్మ ప్రభుత్వం ను తెచ్చుకున్నామని అన్నారు. అనాటి ప్రభుత్వ పెద్దమనిషి రూ.7.19 లక్షల కోట్లు అప్పులు చేశారని అన్నారు. రైతును రాజు ను చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రైతుల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. రూ.20 వేల 6 వందల కోట్ల ను 25.65 లక్షల మంది రైతులకు రుణమాఫీ ప్రభుత్వం చేసిందని అన్నారు. ఎన్నికల ముందు గత ప్రభుత్వం రైతుబంధు రూ. 10 వేలు ఇస్తానని ఇవ్వలేక పోయారని అన్నారు. ఇంది రమ్మ ప్రభుత్వం వచ్చిన తరువాత రూ.12 వేల రైతు భరోసా ఇస్తున్నామని అన్నా రు. వరి వేస్తే ఉరే అని రైతులను గత ప్రభుత్వం3లో పెద్ద మనిషి అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యం కు మద్ధతు ధర తో రూ.500 బోనస్ ఇస్తుందని అన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులలో ఉన్నప్ప టీకీ శ్రీరామనవమి తరువాత ఇందిరమ్మ ఇళ్ల ను పార్టీలకతీతంగా కట్టించి తీరుతామని అన్నారు. రాబోయే వారం రోజులలో పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. పాలేరు లో రూ.950 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. నిరంతరం విద్యుత్ ను సరఫరా చేసేందుకు నూతన విద్యుత్ సబేస్టేషన్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను వడ్డీలు కట్టుకుంటూ మరోక పక్క అభివృద్ధి, సంక్షేమం వెనక పడకుండా చూస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సంస్థ చైర్మన్ బొర్రా రాజశేఖర్, విద్యుత్ సీఈ రాజుచౌహాన్, ఎస్.ఈ.శ్రీనివాసచారీ, జేడీఏ పుల్లయ్య.డీఎస్ వో శ్రీలత, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, వి. రమ్య, భద్రయ్య, కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, రాయపూడి నవీన్, బొందయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ, గుండా బ్రహ్మం, కడియాల నరేష్, బోయిన వేణు, వివిధ సోసైటీ చైర్మన్‌లు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం - మహా:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని ఏలాంటి అవకతవకలు లేకుండా పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో కలిసి సన్న బియ్యం పంపిణీ పై అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రభుత్వం పేద ప్రజల కోసం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలి

**నేలకొండపల్లి, ఏప్రిల్ 4 మహా:** ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాచేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ తన్నీరు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని నాచేపల్లి గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు. కొనుగోలు కేంద్రంలో సన్న రకం ఏ గ్రేడు ధాన్యానికి క్వింటాకి 2320 రూపాయలు, బి గ్రేడ్ ధాన్యానికి 2300 రూపాయల మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సొసైటీ వైస్ చైర్మన్ రేగళ్ల రవి, సంఘం సభ్యులు నల్లాని మల్లికార్జున్, మందడి భుజంగరావు, మందడి వెంకట రామారావు, పొన్నం శివరాజు, సిరికొండ బ్రహ్మయ్య, గంట జగన్నాథం, ఇన్చార్జి సీఈవో సిహెచ్ వీరబాబు, సంఘ సిబ్బంది బి అశోక్, ఏఈఓ శశిరేఖ, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.



## శ్రీరామనవమికి ముస్తాబైన దేవాలయం

**తల్లాడ, ఏప్రిల్, 4( మహా):** శ్రీరామనవమి వేడుకలకు తల్లాడ మండలంలోని నారాయణపురం శ్రీ కోదండ రామస్వామి దేవాలయం ముస్తాబైంది. ఈ సందర్భంగా రామాలయాన్ని అన్ని రంగులతో సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. దాతల సహకారంతో దేవాలయాన్ని నూతన అంగులతో ముస్తాబు చేశారు. ఈ దేవాలయాన్ని 1957 సంవత్సరంలో ఆనాడు నారాయణపురం గ్రామానికి చెందిన రెడ్డెం నారాయణరెడ్డి నిర్మించారు. రెడ్డెం నారాయణరెడ్డి సతీమణి బసవమ్మ కుమారులు రెడ్డెం రామ బసివి రెడ్డి, లక్ష్మారెడ్డి, ఆలయ ధర్మకర్తలుగా పనిచేశారు. ప్రస్తుతం నారాయణరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సతీష్ రెడ్డి ఆలయ ధర్మకర్తలుగా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆలయాన్ని ఇరవై ఒక్క లక్షలతో సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. దేవాలయం చుట్టూ సోలార్ నిర్మాణం, రేకుల షెడ్డు, టైల్స్ ఏర్పాటు చేశారు. దేవాలయానికి రంగురంగుల కలర్లు వేసి నూతన శోభ ఉట్టిపడేలా ఏర్పాట్లు చేశారు. రామాలయంలో దేవతల విగ్రహాలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.



మహా పత్రిక
ANN తెలుగు

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగపరచుకోవాలి

**భద్రాద్రి కొత్తగూడెం - మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బీసీ, ఎంబీసీ, బీసీ ఫెడరేషన్ మరియు (ఈ బి సి, ఈ డబ్ల్యూ ఎస్) నిరుద్యోగులైన యువతీ, యువకులు రాజీవ్ యువ వికాసం పథకానికి వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకానికి బీసీ, ఎంబీసీ(సంచార జాతుల వారు) బీసీ, ఫెడరేషన్ (రజక, నాయి బ్రాహ్మణ, వడ్డెర, బట్రాజు, కృష్ణ బలిజ/పూసల సగర/ఉప్పర, వాల్మీకి/బోయ, కుమ్మరి/శాలివాహన, విశ్వబ్రాహ్మణ, మేదర, కల్లుగీత కార్మికులు, గంగపుత్ర, పెరిక, పద్మశాలి, మేర, ముదిరాజ్, మున్నూరుకాపు, యాదవ మరియు లింగాయత్) కులాలకు చెందిన వారు అర్హులని, రాజీవ్ యువ వికాసం ద్వారా యువతీ, యువకులు ఆర్థిక అభివృద్ధి మరియు స్వయం ఉపాధిని పెంపొందించుకునే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అందుకు ఈ కులాల వారు టిజిఓఎంఎంఎస్ఎన్ఒడబ్ల్యు.సిజిజి.జిఒవి.ఇన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు.





# శ్రీ వెంకటేశ్వరుని కళ్యాణ మహోత్సవం

**ఎర్రుపాలెం, మహా :** కలియుగ ప్రత్యక్ష దైవం అలవేలమంగా, పద్మావతి దేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం వకుళ మాత కల్యాణ మండపంలో పచ్చని తోరణాలతో వేదమంత్రోచ్ఛారణల మధ్య వేలాదిమంది భక్తుల గోవింద నామ స్మరణల తో మంగళ వాయిద్యములతో పూర్తి ఆధ్యాత్మిక శోభతో నైనానందకరముగా కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా స్వామి వారు అమ్మవారు పాణిగ్రహణం జరిగినది . శ్రీ పురాణం రవి కుమార్ శర్మ బ్రహ్మోత్సవంలో దేవాలయ అర్చక స్వాములు శాస్త్రోక్తంగా కళ్యాణ కరతువును అద్వేతం రక్తి కట్టేలా నిర్వహించినారు. ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, వరపూజ, పాదప్రక్షాళన, మధుపర్కములు, యోక్త్ర పూజ, మాంగల్య పూజ నిర్వహించి, లోక నాయకునికి ముత్యాల తలంబ్రాలు వధువులు శ్రీ అలివేలు మంగ, పద్మావతి అమ్మవారు శిరస్సున పోసుకున్న ఘట్టం భక్తులకు ఎంతో మధురానుభూతిని కలిగించింది. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి నుండి రాబడిన ముత్యాల తలంబ్రాలను దేవస్థానం కార్యనిర్వాహణాధికారి దంపతులు స్వామి వారికి సమర్పించినారు. జమలాపురం గ్రామపంచాయతీ తరపున ఆనవాయితీగా తెచ్చు పట్టు వస్త్రములు, ముత్యాల తలంబ్రాలను స్పెషల్ ఆఫీసర్ పి సుజిత గారు, పంచాయతీ కార్యదర్శి గరికపాటి కుమార్ సమర్పించారు. దాతలు శ్రీ తుళ్లూరు కోటేశ్వరరావు, నిర్మలా కుమారి దంపతులు స్వామివార్లకు పట్టు వస్త్రములు సమర్పించినారు. వీరి ఆధ్వర్యంలోనే స్వామి వార్ల "తెప్పోత్సవం" వార్షికముగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో వేలాదిగా పాల్గొని కళ్యాణాన్ని తిలకించి పరమానంద దరితులైనారు. జమలాపురం ఎరుపాలెం, మధిర, తిరువూరు మరియు మైలవరం ప్రాంతముల నుండి విశేషముగా తరలివచ్చిన భక్తులకు ఉచితముగా మంచినీరు, వితరణములతో పాటు కుర్నవల్లి గ్రామానికి చెందిన శీలం వెంకట్రామిరెడ్డి విశేషముగా అన్నదానం నిర్వహించినారు. సాయంత్రం 05-00 గంటల నుండి శ్రీవారు గ్రామ సేవగా శేష వాహనంపై బయలుదేరి భక్తజన సందో హ స్వాగతముల మధ్య గ్రామ చెరువు నందు ఘనంగా తెప్పోత్సవము అని పిలువబడు ప్లవంగోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు, వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, వకుళ మాత కళ్యాణమండపం నిర్మాణ దాత తుళ్లూరు కోటేశ్వరరావు, నిర్మల దంపతులు, మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, గరుడాలయ నిర్మాణ దాత మూల్పూరి శ్రీనివాసరావు గారు, దేవస్థానం ధార్మిక భవనం నిర్మాణదాత చిన్నం రామకోటయ్య గారు, అర్చకులు, దేవస్థాన సిబ్బంది, జమలాపురం గ్రామ పెద్దలు, నాయకులు, సత్య సాయి సేవా సమితి వారు పాల్గొని స్వామివారి కల్యాణమును దిగ్విజయము చేసినారు.


## బీసీలకు 42% రిజర్వేషన్

**ఖమ్మం, ఏప్రిల్ 4:మహా:** రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదించిన తీర్మానం పట్ల ఓబీసీ వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ చారిత్రక నిర్ణయానికి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలపడానికి ఖమ్మం జిల్లాలో ఓబీసీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ అభినందన సభ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన సన్నాహక సమావేశం శుక్రవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, టీపీసీసీ ఉపాధ్యక్షులు నూతి సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పుచ్చకాయల వీరభద్రం మాట్లాడుతూ, "తెలంగాణ అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను ఆమోదించడంతో రాష్ట్ర బీసీ వర్గాల న్యాయమైన ఆకాంక్షలు తీరుతున్నాయి. ఈ సమావేశంలో జిల్లాలోని బ్లాక్, మండల, పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. రానున్న రోజుల్లో భారీ జనసమీకరణతో కూడిన అభినందన సభను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో నుండి బీసీ నాయకులు, కార్యకర్తలు ఆ సభకు విచ్చేయాలని పిలుపునిచ్చారు.



## త్రాగునీటి సమస్యలను పరిష్కరించండి

**సత్తుపల్లి - మహా:** నియోజవర్గంలో వేసవి కాలంలో కాలంలో త్రాగినీటి సమస్య రాకుండా చూడాలని ఉండాలని ఖమ్మం కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ ముజబుల్ ఖాన్ ను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట నాగమయ్య దయానంద్ కలిసి వినతి పత్రం అందించారు.. నియోజకవర్గం లో నీటి సమస్య వున్న ప్రాంతాలను గుర్తించి ప్రజలు ఇబ్బందులు పడకుండా నూతన బోర్లు వేయాలని, రిపేర్ లు వున్న మోటర్లు గుర్తించి తక్షణమే పేర్లు చేయించాలని ఆమె కోరారు. సత్తుపల్లి, కల్లూరులో షాదీఖానా నిర్మాణ పనులు, ఖబ రిస్తాన్ చుట్టూ గోడ నిర్మాణాలు చేపట్టాలన్నారు , పలు మసీద్ లో సమస్యలు గురించి ఆమె వివరించారు. నియోజకవర్గంలో పలు అభి వృద్ధి, సమస్యలు గురించి ఖమ్మం కలెక్టర్‌తో చర్చించారు.






# రామయ్య కళ్యాణానికి సర్వం సిద్ధం

- ముఖ్యమంత్రి వస్తున్నారు
- భక్తులు మెచ్చేలా ఏర్పాట్లు
- సమన్వయంతో పనిచేయాలి
- మంత్రి తుమ్మల నాగేశ్వరావు

**మహా భద్రాచలం:** అయోధ్యలో వెలసిన రాముడు కంటే దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో రాముడు నడయాడిన ప్రాంతం భారతదేశానికి తలమానికమని అటువంటి రాముడి కళ్యాణానికి దేశ విదేశాల నుంచి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు ఆదేశించారు. శుక్రవారం నాడు భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణం, పట్టాభిషేకం మహోత్సవాల నిర్వహణపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాముల వారి కళ్యాణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు అందజేయడానికి వస్తున్నందున జిల్లా యంత్రాంగం సమన్వయంతో వారికి అప్పగించిన బాధ్యతలే కాకుండా తోటి అధికారుల బాధ్యతలు కూడా తీసుకొని వివిఐపీలకు, వీఐపీలకు,రామ భక్తులకు గాని, ప్రజలకు గాని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. స్వామి వారి కళ్యాణం వైభవపేతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, భక్తుల రాకను దృష్టిలో పెట్టుకొని అందుకు తగ్గట్లు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఈనెల 06 వ తేదీన స్వామివారి కళ్యాణం ఉదయం 10:30 నుండి 12 గంటల 30 నిమిషాల వరకు జరుగుతుందని అలాగే ఏడవ తేదీన జరిగే మహా పట్టాభిషేకం ఉదయం 10:30 గంటల నుండి 12:30 గంటల వరకు జరుగుతుందని అన్నారు. భక్తుల సౌకర్యార్థం స్వామి వారి కళ్యాణం టికెట్లు దేవస్థానం సి ఆర్ ఓ కార్యాలయం, భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో అందుబాటులో ఉంచామని, అలాగే ఆన్లైన్లో కొనుగోలు చేసుకోవడానికి ప్రత్యేకమైన యాప్ ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. స్వామివారి తలంబ్రాలు, ప్రసాదాలు పంపిణీకి ప్రత్యేక కౌంటర్లు, అత్యవసర చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 50 బెడ్లు, ప్రత్యేక వార్డు మరియు పర్ణశాలతో కలుపుకొని 13 మెడికల్ క్యాంపులు, మెడికల్ ఆఫీసర్లు సిబ్బంది సరిపడా మందులు అందుబాటులో ఉంచుకున్నామని అన్నారు. కళ్యాణం తిలకించడానికి మండపాన్ని 26 సెక్టార్లుగా ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి సెక్టార్కు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, భక్తులకు మంచినీరు, మజ్జిగ పాకెట్లు, విఐపి సెక్టర్ మొదలుకొని భక్తులకు మంచినీళ్లు కుళాయిలు ఏర్పాటు చేశామని, పార్కింగ్ ప్రదేశాలతో పాటు ఏడు చోట్ల మరియు భద్రాచలం పట్టణంలో డ్రమ్ములు ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ ద్వారా మంచినీటి సౌకర్యం కల్పిస్తున్నామని, అన్ని శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని, కరకట్ట ప్రదేశం నుండి కళ్యాణం జరుగు స్టేడియం, భద్రాచలం పట్టణం, దేవాలయం పరిసరాలలో ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా 35 చోట్ల 350 మంది గ్రామపంచాయతీ వర్కర్స్ ను అందుబాటులో ఉంచామని అన్నారు. స్వామివారి తలంబ్రాలు పంపిణీకి 80 కౌంటర్లు, లడ్డూలు సరఫరాకు 19 కౌంటర్లు, ప్రతిరోజు లక్షన్నర లడ్లు, భక్తులకు అందించేలా చర్యలు తీసుకున్నామని, ఈ సంవత్సరం భక్తులకు తలంబ్రాలు కొరత కాకుండా 200 క్వింటాళ్లు తయారుచేసి సిద్ధంగా ఉంచామని అన్నారు. కళ్యాణానికి తెలంగాణ సీఎం వస్తున్నందున బిపిఎల్ లో మూడు చోట్ల హెలిపాడ్లతోపాటు అదనంగా టొబాకో బోర్డులో కూడా హెలిప్యాడ్ సిద్ధంగా ఉంచుకోవాలని, భారీ కేడింగ్ తో పాటు సారపాక నుండి కళ్యాణ మండపం వరకు రోడ్డుకి ఏమైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేయించుకోవాలని, గ్రామపంచాయతీ వారి సహకారంతో రోడ్డు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సహకార సంస్థ చైర్మన్ పోదాం వీరయ్య, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి, రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్ రావు పాల్గొన్నారు.

## వక్ఫ్ బిల్లు ఆమోదంపై ముస్లింల నిరసన

**సత్తుపల్లి - మహా:** వర్ఫ్బ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి ఏకపక్షంగా ఆమోదం పొందేలా చేసుకుందాం విధానానికి నిరసనగా ముస్లిం సంఘాలు నల్ల బ్యాడ్జీలు ధరించి ఆర్టీసీ బస్టాండ్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు శుక్రవారం పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ కు వినతి అందించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా తీసుకుంటున్న నిర్ణయాలను వారి నిరసించారు. ఈ బిల్లుకు మద్దతు తెలిపిన తెలుగుదేశం, జనసేన, నితీష్ కుమార్ జేడీయు పార్టీలకు తగిన సమయంలో ముస్లింలు గుణపాఠం చెప్తారన్నారు. జామా మసీద్ అధ్యక్ష కార్యదర్శులు నాయబ్ రసూల్ , ఎండి కమల్ పాషా, ఎస్ కే రఫీ ఎస్ కే మౌలాలి, ఎండి రిజాజిద్దీన్ షాకీర్, అమీర్ జానీ ఆదిల్ షరీఫ్, ఎస్ కే ఇమామ్, కాంగ్రెస్ నాయకులు కాదే చెన్నారావు, పింగళి సామేలు సిపిఎం నాయకులు రావుల రాజబాబు తదితరులు ఉన్నారు.





# సొమ్ము కేంద్రానిదే... సోకు రాష్ట్రానిదా?

**సన్నబియ్యం పథకంపై బీజేపీ గర్జన**

**కమ్యూనిస్టుల కనుమరుగుపై చర్చ**

**మార్తినేని ధర్మారావు**

**ఖమ్మం - మహా:** తెలంగాణ రాజకీయ ప్రహసన వేదికగా మారుతోంది. కేంద్రం నిధులతో అమలవుతున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తమ ఖాతాలో వేసుకుంటోందని బీజేపీ ఆరోపిస్తోంది. దేశ రాజకీయ ధోరణులను ప్రతిబింబించేలా, ఖమ్మం వేదికగా బీజేపీ నేత మార్తినేని ధర్మారావు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా సన్నబియ్యం పంపిణీ, రైతుల సంక్షేమం, విద్యార్థుల భవిష్యత్తు, రేషన్ దందా, భూకబ్జాల అంశాలపై కేంద్రం నిధులతో నడుస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం హంగు చాటడం ప్రజలను మభ్యపెట్టడమేనని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటు కమ్యూనిస్టుల గాత్రం మూగబోయిందని, కాంగ్రెస్ నియంతృత్వ పాలన ప్రజలను నిరాశకు గురిచేస్తోందని ధర్మారావు గళమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికలు, రైతు సమస్యలు, ఉద్యోగాల పేరుతో సాగుతున్న మాయాజాలంపై బీజేపీ నిప్పులు చెరిగింది. కేంద్ర నిధులతో నడుస్తున్న పథకాలకు రాష్ట్రం శ్రేయస్సు తీసుకుంటోందన్న విమర్శల చుట్టూ రాజకీయ చర్చ ముదిరుతోంది.

"సొమ్ము కేంద్రానిది %-% సోకు రాష్ట్రానిది" అనే మాటలతో ఆయన వ్యంగ్యంగా విమర్శించారు. ఇదే విధంగా కమ్యూనిస్టులు రాష్ట్ర రాజకీయాల్లో కనుమరుగవుతుండడం ప్రజల ఆలోచనా మార్పుకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ నియంతృత్వ పాలనను చూసి ప్రజలు బాధపడుతున్నారని, తక్షణమే బీజేపీకి మద్దతు పెరుగుతోందని ధర్మారావు స్పష్టం చేశారు. ధర్మారావు మాట్లాడుతూ, తెలంగాణలో బీజేపీ సభ్యత్వాల సంఖ్య 49 లక్షలకు దాటి, 41 వేల పైచిలుకు క్రియాశీలక కార్యకర్తలతో పార్టీ బలపడుతోందన్నారు. గత పదేళ్లలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధిలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. మహిళల అభివృద్ధి, బడుగు వర్గాల పట్ల కేంద్ర ప్రభుత్వం చూపిన ప్రత్యేక దృష్టిని కొనియాడారు. అంతేకాదు,



ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, ఎరువులు, విత్తనాల విషయంలో పూర్తిగా వైఫల్యం పాలైందని ఆరోపించారు. నాలుగువేల రూపాయల పింఛను అంశం అటకెక్కిపోయిందని, ఉద్యోగాల జాతర పేరుతో గత ప్రభుత్వ నోటిఫికేషన్లను చూపించడం ఓ మాయాజాలమని విమర్శించారు.

## ఫీజు రీయంబర్స్మెంట్‌తో విద్యార్థుల పెను బాధలు

ప్రైవేటు కళాశాలల్లో విద్యార్థులు ఫీజు రీయంబర్స్మెంట్ ఆలస్యం వల్ల తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధర్మారావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే ఈ అంశాన్ని పరిష్కరించాలని కోరారు.అలాగే, రేవంత్ రెడ్డి శని, ఆదివారాల్లో ఢిల్లీ పాలన చేయడాన్ని ఉద్దేశిస్తూ - "తెలంగాణను గాలికి వదిలేశాడు" అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ - కాంగ్రెస్ పార్టీలను "బొమ్మ-బొరుసు పార్టీలుగా" అభివర్ణిస్తూ, ప్రజల అభిమతానికి వ్యతిరేకంగా పని చేస్తున్నాయని మండిపడ్డారు.

## హెచ్ఐఐసీ - అడవిని అమ్ముకునే కుట్ర

హైదరాబాద్‌లో జరుగుతున్న హెచ్ఐఐసీ వ్యవహారంపై ధర్మారావు స్పందిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అడవిని అమ్ముకొని కోట్లు సంపాదించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. సుప్రీం కోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి చెంపపెట్టుగా నిలిచిందని ఎద్దేవా చేశారు. "కాంగ్రెస్ పార్టీ గడీల పార్టీ %-% దొరల పార్టీ %-% భూస్వాముల పార్టీ" అని మండిపడిన ఆయన, ఇది ప్రజలను దోచుకునే నియంతృత్వ శైలి అని చెప్పారు.

## మోసగిస్తున్న పాలకులపై పోరాటం

**కారేపల్లి, మహా:** ప్రజలకు హామీలిచ్చి మోసం చేస్తున్న పాలకులపై అమరుల స్ఫూర్తితో పోరాటాలు సన్నద్ధం కావాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర అన్నారు. శుక్రవారం చీమలపాడుకు చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ప్రజాపోరాటాల నిర్మాత అమరజీవి రాచర్ల జయరామయ్య 29వ వర్ధంతి జరిగింది. జయరామయ్య స్తూపానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా జరిగిన సభలో కే.నరేంద్ర మాట్లాడుతూ చీమలపాడు ప్రాంతంలో పోడు, వ్యవసాయకూలీ, తునికాకు వంటి అవేక పోరాటాలకు రూపకల్పన చేసిన పోరాటాల నిర్మాతన జయరామయ్య అని కొనియాడారు. చేతి వృత్తిలో నిపుణతో పాటు ప్రజలను చైతన్యం చేయటంలో ఆయన చేసిన కృషి అమోఘమన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాల పేరిట యువతను, రైతు నల్లచట్టాలు, విద్యుత్ చట్టం పేరుతో రైతులను మోసగిస్తుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి తీసిపోనట్టు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు, 420 హామీలతో దగా చేసిందన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు యనమనగండ్ల రవిబాబు, రాచబంటి పుల్లయ్య, అజ్మీర శోభన్ బాబు, మన్నెం బ్రహ్మయ్య, శేరు వెంకన్న, పోతురాజు చందర్‌రావు, శేరు లలితమ్మ, భారత లక్ష్మి, రాచర్ల రణధీర్, రాచర్ల నాగమణి, రాంబాబు, ప్రజానాట్యమండలి నాయకులు వాంకుడోత్ రామకోటి పాల్గొన్నారు.



## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు

**కారేపల్లి, మహా:** కారేపల్లి సోసైటీ ఆధ్వర్యంలో ధాన్యం, మొక్కజొన్న ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు సోసైటీ అధ్యక్షులు దుగ్గినేని శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మద్దతు కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. కారేపల్లి మండలంలో సోసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలుకు విశ్వనాధపల్లి, సీతారాంపురం కేంద్రాలను ఏర్పాటు చేయటం జరుగుతుందని, మొక్కజన్న కొనుగోలుకు మాధారం కేంద్రాన్ని ప్రారంభించటం జరుగుతుందన్నారు. వరి సన్నరకం క్వింటా రూ. 2320, మొక్కజన్న క్వింటా రూ. 2225 లను కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రెన్యూవల్ చేసుకోని వారిపై సహకార చట్టం ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు. రైతులు సోసైటీ అధికారులకు సహకరించాలని కోరారు.

## రెండు బైక్లు డీ.. వ్యక్తికి తీవ్ర గాయాలు

**నేలకొండపల్లి, ఏప్రిల్ 4 మహా:** మండలం లోని రెండు బైక్లు డీకొని ఓ వ్యక్తి కి తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి గ్రామం వద్ద ఉనన టోల్ గేట్ వద్ద శుక్రవారం రెండు బైక్లు డీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఖమ్మం కు చెందిన బ్యాంక్ ఉద్యోగి



పాపాచారీ కి తీవ్ర గాయాలైయ్యాయి. టోల్ గేట్ సిబ్బంది 108 ద్వారా నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రధమ చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. మరో ఇద్దరు కు స్వల్పగాయాలైయ్యాయి.

మహా పత్రిక
ANN తెలుగు

## కొత్తగూడెంలోని పద్మావతి ఖని తనిఖీ



**భద్రాద్రి కొత్తగూడెం - మహా:** నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) డైరెక్టర్ (పా) కే. వెంకటేశ్వర్లు కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖనిని తనిఖీ చేశారు. శుక్రవారం పద్మావతి ఖని మైన్ ను తనిఖీ చేసిన వెంకటేశ్వర్లు మైన్లో బొగ్గు ఉత్పత్తి వివరాలను మైన్ మేనేజర్ మరియు ఏజెంట్ లతో సమీక్షించారు . మైన్ లోని సర్ఫేస్ టన్నెల్ పనుల పురోగతిని సమీక్షించారు. అనంతరం ఆయన అండర్ గ్రౌండ్ మైన్ నందు దిగి మన్ రైడింగ్ సిస్టం, మరియు అండర్ గ్రౌండ్ పని స్థలాలను సంబంధిత అధికారులతో సమీక్షించారు. కంటిన్యూషన్ మైనర్ వర్కింగ్ కండిషన్స్ ను సంబంధిత అధికారులతో చర్చించి కంటిన్యూషన్ మైనర్ పనితీరును మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి సీఎం సెక్షన్ వారికి సలహాలను సూచనలను అందచేశారు. మైన్లో బొగ్గు ఉత్పత్తిని పెంచేందుకు ఎల్ హెచ్ డి యంత్రాలను పెంచాలని ఏజెంట్ మరియు మేనేజర్, అడగగా అందుకు డైరెక్టర్ సానుకూలంగా స్పందించి యంత్రాలను పెంచే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. కొత్తగూడెం ఏరియా జిఎం షాలెం రాజు, జిఎం (సేఫ్టీ) కొత్తగూడెం రీజియన్ తివారి, కొత్తగూడెం ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం వెంకటేశ్వర్లు, పద్మావతి ఖని ఏజెంట్ బి. రవీందర్, మేనేజర్ శ్యాం ప్రసాద్, సర్వేయర్ ఏం ప్రదీప్ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు సింగరేణి ఓసీలో నిలిచిపోయిన బొగ్గు ఉత్పత్తి



**సత్తుపల్లి - మహా:** జే.వి.యర్ బొగ్గు గనుల లో గురువారం అర్ధరాత్రి వర్షాలకు గనంలో వర్షం నీరు నిలిచిపోవడంతో పనులకు ఆటంకం కలిగింది. జేవియర్ ఓ సిలో పదివేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలిగింది. 40 క్యూబిక్ మీటర్ల మట్టి పని నిన్ను నిలిచిపోయింది. కిష్టారం బొగ్గు గనులలో మూడువేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలగా 15 క్యూబిక్ మీటర్ల మట్టి పని నీ లీ చిపోయింది. ఓసి లోకి శరణం నీటిని మోటార్ల సహాయంతో బయటకు తోడివేస్తున్నారు. పనులకు ఆటంకం కలగడంతో ఎక్కడ వాహనాలు అక్కడే నిలిచిపోయాయి.

## శ్రీ చైతన్య లో స్నాతకోత్సవం

**ఖమ్మం టౌన్ - మహా:** ఖమ్మం జిల్లాలోని శ్రీ చైతన్య స్కూల్ నందు శుక్రవారం యూకేజీ , ఐదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు స్నాతకోత్సవం నిర్వహించారు. దీనికి గాను పిల్లలు భవిష్యత్తులో ఇంకా మంచి బహుమతులను అందుకోవాలని, వారి యొక్క తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని, పిల్లలందరూ ఉన్నత స్థాయికి ఎదగాలని డైరెక్టర్ శ్రీవిద్య సందేశం ఇచ్చారు . అనంతరం పిల్లలందరూ చక్కటి నృత్య ప్రదర్శనతో అలరించారు. అనంతరం పిల్లలందరికీ పట్టాలు,ధృవపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమానికి విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య , ఏజీఎం చేతన్ , ప్రిన్సిపాల్ నీరజ, ప్రైమరీ అకాడమిక్ కోఆర్డినేటర్ పార్వతి, ప్రీ ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ గౌతమి,ప్రైమరీ ఇన్చార్జి హారిక, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి గీత విద్యార్థినీ,విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# మత్స్యకారులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం

### రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి

### గిరిజన మత్స్యకారులకు వలలు పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి



**కూసుమంచి, ఏప్రిల్ 4, మహా:** మత్స్యకారులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి కూసుమంచి లోని తన క్యాంపు కార్యాలయంలో గిరిజన మత్స్యకారులకు వలలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మత్స్యకారులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి, న్యూ ఢిల్లీ ఆర్థిక సహాయంతో, ఖమ్మం జిల్లా మత్స్యకార గిరిజనుల అభివృద్ధి కొరకు పాలేరు మత్స్య పరిశోధన స్థానంలో 3 రోజుల శిక్షణ తో పాటు, వారి ఆర్థిక అభివృద్ధి, చేపల పట్టుబడి కోసం వలలు తదితర సామాగ్రి కలిపి ఒక్కొక్కరికి 8 వేల 500 రూపాయల విలువ చేసే సామాగ్రి చొప్పున 50 మంది గిరిజన మత్స్యకారులకు మంత్రి అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అన్ని రకాలుగా అండదండలుగా ఉంటుందని అన్నారు. దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలు అందజేశారు. దివ్యాంగ సోదరులకు గతంలోనే మూడు చక్రాల వాహనాలు పంపిణీ చేశామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని రాష్ట్రంలోని దివ్యాంగులందరికీ వాహనాలు భవిష్యత్తులో అందిస్తుందని అన్నారు. అనంతరం కూసుమంచిలో 35 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న విద్యుత్ శాఖ రెవెన్యూ కార్యాలయ భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిఇ రాజు చౌహాన్, ఆపరేషన్ సర్కిల్ ఎస్ఇ ఈ. శ్రీనివాస చారి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, విద్యుత్ శాఖ డిఇ లు సిహెచ్. నాగేశ్వరరావు, హీరాలాల్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
5-4-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక



# అత్యాధునిక వసతులతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల

**వైరా - మహా:** విద్య ప్రాధాన్యత అంశంగా ప్రభుత్వ లక్ష్యం మేరకు, విద్యార్థులకు ప్రపంచంతో పోటీపడే విద్య అందే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. వైరా అసెంబ్లీ నియోజకవర్గంలో మెదటి విడతలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయం నిర్మించాలని ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా శు క్రవారం వైరా పట్టణంలో నూతనంగా నిర్మించే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల కు అనువైన స్థలాలను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ముందుగా కే.వి.సి.ఎం కళాశాల, తరువాత తెలంగాణ గురుకుల పాఠశాలలను తిరిగి విశాలమైన భవనాలు, ప్లే గ్రౌండ్ లకు సరిపడ స్థలం కోసం సాధ్యసాధ్యలను క్రేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ... యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు ద్వారా వేలకు పైగా విద్యార్థులు విద్య అభ్యసిస్తారని దానికి అనుగుణంగా అనువైన స్థలం ను సిద్దం చేయాలని అన్నారు.పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించడం ముఖ్యమని, ఇందులో భాగంగా మౌళిక వసతులు, ప్రభుత్వం ఆలోచనతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని వర్గాల వారికి రెసిడెన్షియల్ సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు అద్భుతమైన మౌళిక వసతులతో సౌకర్యవంతమైన భవనాలు నిర్మిచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో కల్పించడం జరుగుతుందని, క్రీడలు ఆడేందుకు వీలుగా విశాలమైన మైదానాలు, కోర్టులు ఏర్పాటు కు అనువైన స్థలం ను ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని కలెక్టర్ అన్నారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, వైరా తహసీల్దార్ శ్రీనివాసరావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో వైభవంగా ద్వజారోహణము..

**మహా భద్రాచలం:** భద్రాద్రిలో జరుగుతున్న శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా శు క్రవారం ధ్వజరోహణం, సకల దేవతాహ్వానం ఘనంగా నిర్వహించారు.దేవతలు అందరికి రామయ్య పెండ్లికి వచ్చి దీవించాలని కోరడమే సకల దేవతాహ్వానం అంటారు.ఉదయం నిత్యవిధి అనన్తరం యాగశాలలో అగ్నిప్రతిష్ట నిర్వహించారు.అనంతరం ధ్వజస్థంభమువద్ద ధ్వజారోహణ కార్యక్రమము జరిపారు. ఈ ధ్వజారోహణ అనునది ఈమహొత్సవములో అత్యంత ప్రాముఖ్యము కలిగినది. గరుధ భగవానుని న్యాసధ్యానాదులతో అర్చించి, స్తంభ ధ్యానము, గరుడ మంగళాష్టక పఠన, గరుడదండకం, చూర్ణికపఠన పూర్వకంగా వేదస్వ రూపుడైన గరుడమూర్తినిఆరాధించి ముద్దానము నివేదించి గరుడ మంత్రముతో "ధ్వజా రోహణము"సకలవాద్యములు మ్రోగు చుండగా వేదనాదంతో వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంతానార్థులైన స్త్రీలకు గరుడప్రసా దముఅందజేశారు. తదుపరి యాగశాలలో వివిధహామములు జరిపారు. సాయంత్రం ప్రాక ారర మంటపంలో బేరీ మొదలగు వాయిద్యములు



అర్చనా పూర్వకముగా సకల దేవతాహ్వానం, ఆలయమునకు అన్ని దిక్కులయందు ఆవాహన బలిప్రదానం జరిపారు.

# గురుకులాల ఫలితాలలో బాల తెలుగు విద్యార్థుల ప్రతిభ

**నేలకొండపల్లి, ఏప్రిల్ 4 మహా :** మండల కేంద్రంలోని బాల వెలుగు పాఠశాలకు చెందిన విద్యార్థులు గురుకులాల 5 వ తరగతి లో ప్రవేశాల ఫలితాలలో ప్రతిభ చూపారు.మొత్తం 16 మంది విద్యార్థులకు గాను, 11 మంది వివిధ గురుకుల పాఠశాలలో సీట్లు సాధించారు. శుక్రవారం విడుదల చేసిన గురుకులాల ఫలితాలలో ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఈశ్వర్(నాగార్జున్సాగర్), ప్రవీణ్( మరిపెడ), సంజయ్కుమార్ (మహూబుబాద్), శ్రీనాధ్నయక్ (రఘునాధపాలెం), వికాస్ (రఘునాధపాలెం), యువరాజ్ (సింగారెణి), చరణ్కుమార్ (నేరేడుచర్ల), బీ.కుమారి (వైరా), బిందు (వైరా), సిందూ (భద్రాచలం), ఇస్లావత్ దీక్షత్(లంకపల్లి) గురుకుల పాఠశాలలో సీట్లు సాధించినట్లు బాలవెలుగు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెదవల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఈ –సందర్భంగా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు ప్రతిభ సాధించేందుకు అవసరమైన శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు.

# సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం

**చింతకాని, ఏప్రిల్ 4 (మహా):** :సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని కాంగ్రెస్ నాయకులు ఇనుకుళ్ళ నాగసురారెడ్డి అన్నారు. మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో శుక్రవారం సన్న



బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించటం గొప్ప విషయం అన్నారు. ఇలాంటి పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ఆహార భద్రత కల్పించే లక్ష్యంతో డిప్యూటీ సీఎం, రాష్ట్ర, ఆర్థిక విద్యుత్ ప్రణాళిక శాఖ మచ్చులు మల్లు భట్టి విక్రమార్క ఈ పథకాన్ని రూపకల్పన చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అలవాల జనార్దన్ రావు, మందటి వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు మండే కృష్ణయ్య, మండే రామలింగయ్య సిపిఎం నాయకులు వత్సవాయి జానకిరాముడు, కొల్లి నారాయణ, లింగం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పళ్లెంలో అన్నపూర్ణ నైవేద్యం

**కామేపల్లి - మహా:** తెలంగాణ రాష్ట్రంలోని పేదలకు ఆకలే అనుభవంగా మిగిలిపోకుండా అన్నపూర్ణ స్ఫూర్తితో ముందుకు సాగుతున్న రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ పాలనకు దారితీసే సంకేతాలుగా ఓదార్పు చర్యలు




చేపడుతోంది. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుదారులందరికీ నాణ్యమైన సన్నబియ్యం అందించేందుకు చర్యలు ముమ్మరమవుతున్నాయి. కామేపల్లి మండల పరిధిలోని పాతలింగాల, నెమలిపురి, గోవింద్రాల, కొత్తలింగాల గ్రామాలలో శు క్రవారం నిర్వహించిన రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

## కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 143.50 లక్షల టన్నులు

**భద్రాద్రి కొత్తగూడెం - మహా:** కొత్తగూడెం ఏరియా గత ఆర్థిక సంవత్సరం (2024–25) గాను కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 143.50 లక్షల టన్నులు (వీకేఓసి కు నిర్దేశించిన లక్ష్యాన్ని మినహాయింపు చేసి) గాను 144.18 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని 100.5 శాతం తో సాధించినట్లు కొత్తగూడెం ఏరియా జిఎం ఎం షాలెంరాజు శుక్రవారం మీడియా కు తెలిపారు. కొత్తగూడెం జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ ఉత్పత్తి సాధనలో ప్రధాన పాత్ర పోషించిన జే.వి.ఆర్ ఓసి ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 112 లక్షల టన్నులకు గాను 114.58 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని రక్షణతో సాధించి సింగరేణి సంస్థకు పెద్దన్న పాత్ర పోషిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని, ఇలాగే రానున్న ఆర్థిక సంవత్సరాలలో కూడా ప్రధాన పాత్ర పోషిస్తూ సింగరేణి అభివృద్ధిలో ముందు వరుసలో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.

# మహా మనిషి వాజ్‌పేయి

## మాజీ శాసనసభ్యులు మార్తినేని, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోటేశ్వరరావు

## ఖమ్మం ఘనంగా అటల్ జయంతి వేడుకలు




**ఖమ్మం - మహా:** నాటి బీజేపీ నేతలకు ఘన సన్మానం మహా మనిషి, మహనీయుడు అటల్ బీహారీ వాజ్‌పేయి అని, ఆయన అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు నేటికీ కొనసాగుతూ కోట్లాది మంది పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆదర్శనీయంగా ఉన్నాయని బీజేపీ తెలంగాణ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్, మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు, ఆ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావులు పేర్కొన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలు ఖమ్మం గట్టయ్య సెంటర్‌లో జిల్లా బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వాజ్‌పేయి అధికారంలో ఉన్నప్పుడు ఖమ్మం జిల్లా బీజేపీలో పని చేసిన సీనియర్ నేతలను జిల్లా పార్టీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సామూహిక వందేమాతర గీతం ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో మార్తినేని ధర్మారావు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి సేవలు గర్వనీయమని, ముఖ్యంగా ఆయన ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసి తన మార్క్‌ను చాటుకున్నారని కొనియాడారు. నేటికీ వాజ్‌పేయి పథకాలకు ప్రజల్లో తీవ్ర ఆధరణ ఉందని, అటువంటి మహనీయుడిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ మహనీయుడు అటల్ బిహారీ వాజ్‌పేయి సంక్షేమ పథకాలను ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని కొనియాడారు. ఇక పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త వాజ్‌పేయిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే జరగాల్సిన స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన వలన ఆలస్యమయ్యాయని, ఎప్పుడు నోటిఫికేషన్ వచ్చినా జిల్లాలో బీజేపీ సత్తా చాటడానికి ప్రతి కార్యకర్త సైనికునిలా పని చేయాలని కోరారు. ముఖ్యంగా బూత్‌లెవల్ నుండి కార్యకర్తలు శక్తివంచన లేకుండా బీజేపీ గెలుపుకు కృషి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌తో కలిసి కుయుక్తులు పన్నేందుకు సిద్ధంగా ఉందని, ఆఎత్తులను తిప్పికొట్టి ఖమ్మం జిల్లాలో బీజేపీ సత్తా చాటాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధి, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు తదితర అంశాలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఇక ఖమ్మం జిల్లా ఎన్నికల కమిటీ కన్వీనర్‌గా వేల్పుల సుధాకర్, కో కన్వీనర్లుగా ఎర్లగడ్డ రమణారావు, సుదర్శన్ మిశ్రా, వేణుగోపాల్ రెడ్డి, నెల్లూరి బెనర్జీలను నియమించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అటల్ బిహారి వాజ్‌పేయి కాలం నాటి సీనియర్ నాయకులు సామినేని రాఘవులు, వెంపటి లక్ష్మీనారాయణ, సంబంగి భాగ్యలక్ష్మీ, గొట్టపు రామ్మోహన్‌రావు, దుద్దుకూరి వెంకటేశ్వరరావు, మందడపు సుబ్బారావు, గెల్లా చక్రపాణి, కె.వెంకన్న, డోకుపర్తి రవీందర్, గుత్తా వెంకటేశ్వర్లు, కొటేరు మోహన్‌రెడ్డి, దొడ్డపనేని కృష్ణయ్య, వక్కలంక సుబ్రమణ్యం, పల్లపు వెంకన్న, రాంచందర్, వజ్రాల వేమరెడ్డి, మద్దినేని వెంకటేశ్వర్లు, దాసరి వెంకటేశ్వర్లు, గొర్రె రసం చందర్, బెల్లం మురళి, ఉన్నం వెంకన్న, కన్నేటి కోటయ్య, ఏనుగు నాగిరెడ్డిలను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మానగ్రహీతలు తమ అనుభవాన్ని గురించి పలు సూచలను చేశారు. ఈ కార్యక్రమంలో గెంటేల విద్యాసాగర్, దొంగల సత్యనారాయణ, ఇవి.రమేష్, సన్నే ఉదయ్ ప్రతాప్, నున్నా రవి, తక్కెళ్లపల్లి నరేందర్, నరేందర్‌రావు, వెంకటేశ్వరరావు, విజయరాజు, శీలం పాపారావు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.







# భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం – మహా:** ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల మరణించిన హెడ్ కానిస్టేబుల్ బి. పాపా కుటుంబ సభ్యులకు రూ. 8,00,000/- భద్రత ఎక్స్గ్రేసియా చెక్కు ను శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

# పండ్ల వ్యాపారుల తొలగింపు




**ఖమ్మం – మహా:** ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో రహదారిపై పండ్లు అమ్ముతున్న వ్యాపారులను ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తొలగించారు. రోడ్డు మీదుగా వ్యాపారం చేయడం వలన వాహనదారులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుండటంతో ఈ చర్య తీసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అనుసంధాన రహదారుల్లో పెద్ద సంఖ్యలో వాహనాలు, అంబులెన్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే, రోడ్డు పక్కనే వ్యాపారులు పండ్ల దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడుతూ, అత్యవసర సేవలకు ఆటంకం కలుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన
# సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్



**ఖమ్మం – మహా:** మాజీ ఉపప్రధాని, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన సంఘసంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని, ఆయనను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నట్లు బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుక్రవారం మీడియాకు ప్రకటన విడుదల చేసారు. జగ్జీవన్ రామ్ దళిత, బహుజన వర్గాల హక్కుల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేసిన మహనీయుడని నామ కొనియాడారు. ఆయన నిస్వార్థ సేవా భావం, ప్రజలకు చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాలు దేశ అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషించాయని అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొనటంతో పాటు, తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో, ఆయన వివిధ మంత్రిత్వ శాఖలను నిర్వహించారన్నారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు, కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని నిర్మించేందుకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను నేటి తరం యువత స్మరించుకుంటూ, సమాజంలో సమానత్వాన్ని, సమగ్ర అభివృద్ధిని స్థాపించేందుకు కృషి చేయాలన్నారు. దేశ సుస్థిర అభివృద్ధికి, సామాజిక న్యాయ సాధనకు ఆయన చూపిన మార్గంలో నడవడం మన బాధ్యతగా నామ పేర్కొన్నారు.




# ఖమ్మం పార్క్‌లో శుభ్రత

**ఖమ్మం – మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 10వ డివిజన్‌లో ఉన్న ఖమ్మం పార్క్‌లో శుభ్రతా కార్యక్రమం నిర్వహించారు. పార్క్‌లోని కెనాల్‌లో నీటి ప్రవాహంతో చేరిన ప్లాస్టిక్ బాటిల్స్, చెత్త, పిచ్చి మొక్కలను తొలగించేందుకు గ్యాంగ్ వర్క్ పెట్టి శ్రమిస్తున్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు ప్రత్యేక శ్రమతో చెత్తను సేకరించి, నీటిని శుభ్రం చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాల సమస్య రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, నగరపాలక సంస్థ ఇలాంటి చర్యలు తీసుకోవడం ప్రశంసనీయం. ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. నాగరిక సమాజంలో పారిశుద్ధ్యం అనేది అత్యవసరమని, అందరి భాగస్వామ్యంతోనే శుభ్రత సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు. ప్రజలు ప్లాస్టిక్ వ్యర్థాలను నిర్దిష్ట డస్ట్‌బిన్లలో వేయాలని, నీటి మలినాలను తగ్గించేందుకు సహకరించాలని కోరారు.

# సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలి

**ఖమ్మం – మహా:** రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి, సన్న బియ్యం సరఫరాపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా దొడ్డు బియ్యం సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని తెలిపారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని అన్నారు.



## ఎంపీలు వద్దిరాజు, సురేష్ రెడ్డిలు
# ఓబీసీల దీక్షకు సంఘీభావం




**ఖమ్మం – మహా:** దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న ఓబీసీలకు అన్ని రంగాలలో తీవ్ర అన్యాయం జరుగుతుండడం తీవ్ర విచారకరమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి,డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్రలు అన్నారు.చట్టసభలలో ఓబీసీలకు రిజర్వేషన్స్ కల్పిస్తూ, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలంటూ హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్ధేశ్వర్,రాష్ట్ర శాఖ అధ్యక్షులు పర్వతం సతీష్,ఓబీసీ స్టూడెంట్స్ జేఏసీ ఛైర్మన్ జక్కని సంజయ్ తదితరులు ఆమరణ దీక్ష చేపట్టారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రాంగణంలో ఈనెల ఒకటవ తేదీ నుంచి కొనసాగుతున్న ఈ దీక్షా శిబిరాన్ని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్రలు శుక్రవారం మధ్యాహ్నం సందర్శించి తమ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓబీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్స్ కల్పించాలని కోరుతూ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలినాళ్లలోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి నివేదించడాన్ని గుర్తు చేశారు.మహిళలతో పాటుగా బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందేనని వారు స్పష్టం చేశారు. .అయితే, దీనికి ముందు దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటు కులగణన కూడా చేపట్టాల్సి ఉంటుందన్నారు.దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 80ఏండ్లు సమీపిస్తున్నా కూడా ఓబీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం శోచనీయమన్నారు.



- దేవతల ఆహ్వానంతో బ్రహ్మోత్సవ ప్రారంభం
- గరుడానుగ్రహంతో కళ్యాణ యాత్రకు నాంది
- శంఖనాదాల మధ్య శ్రీవైభవ ఘట్టం
- సంతానార్థినులకు గరుడప్రసాదం
- స్వామివారి కృపాకనిక

# ధర్మధ్వజంతో భద్రాచలం దివ్యోద్ఘాతం

"యత్ర యత్ర రఘునాథ కీర్తనం,
తత్ర తత్ర కృతమస్తకాంజలిం?
బాష్పవారి పరిపూర్ణ లోచనం,
మారుతిం నమత రాక్షసాంతకం?"

**భగవంతుని గీతం పాడబడే ప్రతి చోటా, నమస్కారముతో కండ్లు కన్నీళ్లతో నిండే హనుమంతుడు ప్రతిసారి ఉనికిని చూపుతాడనేది ఈ శ్లోక సారాంశం. భద్రాచలం ఈ దృశ్యానికి ప్రత్యక్ష నిదర్శనం. తెలుగు భక్తి, పౌరాణికత, సంప్రదాయం, కళా వైభవం అన్నీ కలిసి ఒకే చోట సాక్షాత్కరిస్తే, అది భద్రాచల పుణ్యక్షేత్రం. ఇక్కడి ప్రతి ఉత్సవం ఆలయ గర్భగృహం నుండీ గోదావరి గట్టు వరకూ రామనామంతో మార్మోగుతుంది. అటువంటి ఉత్సవాలలో అత్యంత ప్రధానమైనది - శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలలో ధ్వజారోహణం. ఈ ఘట్టమే కళ్యాణోత్సవాలకు నాంది. దేవతలంతా ఆహ్వానించబడి, రామయ్య పెళ్లికి స్వయంగా పిలుపు ఇవ్వబడే ఈ ఘట్టం మానవ లోకాన్ని మంత్రముగ్ధం చేస్తుంది. భద్రాచలంలో ఈ ఏడాది జరిగిన ధ్వజారోహణం మరింత వైభవంగా, గంభీరంగా, భక్తిరసపూరితంగా భక్తుల మనస్సులను ముంచెత్తింది.**

**భద్రాచలం - మహా:** శ్రీరాముని ధర్మధ్వజాన్ని ఆకాశమందాకే ఎగురవేసే ఘట్టం –%భక్తులకు ఆధ్యాత్మిక ఉత్సాహానికి ప్రతీకగా నిలిచింది. శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల తొలిరోజైన శుక్రవారం ఉదయం భద్రాచలం ఆలయంలో ధ్వజారోహణం శాస్త్రోక్తంగా, విశిష్టంగా, వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయ నిత్యసేవలు అనంతరం, యాగశాలలో అగ్ని ప్రతిష్ఠకు ముందు మంత్రఘోషల నడుమ వేదపండితులు ప్రత్యేకంగా గరుడ పూజలు నిర్వహించారు. గరుడ మంగళాష్టక పఠనం, గరుడదండకం, స్తంభ పూజల నడుమ, ధర్మధ్వజం గర్వంగా ఎగసిపడింది. ఈ వేళ ఆలయం అంతటా నాదస్వరాలు, మృదంగాలు, శంఖనాదాలు హృదయాలను హత్తుకొన్నాయి. ధ్వజారోహణం సమయంలో సకల వాద్యములు మ్రోగడం, వేదఘోషలతో గంభీరత కలగడం, దేవతల సమ్మేళనమైయ్యేలా అర్చనలు జరగడం భక్తులకు అమోఘానుభూతిని ప్రసాదించాయి. ధర్మధ్వజం ఎగురుతున్న వేళ భక్తులలో ఉత్కంఠ, ఉల్లాసం కలిసిన ఆధ్యాత్మిక జ్వాల ప్రబలింది. ఈ సందర్భంగా సంతానార్థినులకు గరుడప్రసాదం అందజేయడం విశేషంగా నిలిచింది. "గరుడుని అనుగ్రహం పొందితే సంతానసౌభాగ్యం సిద్ధిస్తుంది" అనే నమ్మకం భక్తులలో ఘనంగా నిలిచి, ప్రసాదాన్ని తీసుకున్న ప్రతి ఒక్కరూ కృతజ్ఞతతో సాగరంలా కరిగిపోయారు. సాయంత్రం ఆలయంలో సకల దేవతాహ్వానం ప్రత్యేకంగా నిర్వహించారు. ప్రాకారమంటపంలో బేరీ వాయిద్యాలు మ్రోగించగా, అర్చకులు అన్ని దిక్కుల దేవతల్ని ఆహ్వానిస్తూ బలిప్రదానాలు చేశారు. ఇది భూలోక మహోత్సవానికి దేవతా లోక అనుగ్రహాన్ని సుస్థిరం చేయడమే కాక, రామయ్య పెళ్లికి విశ్వ ఆహ్వానాన్ని ఘనంగా సమర్పించడమేనని పండితులు వివరించారు. ఈ దేవతా పిలుపుతో పాటు భక్తుల గుండెల్లో రామనామ జపం పెరుగుతోంది. ప్రతీ భక్తుడూ కీర్తనలు ఆలపిస్తూ హనుమంతునిలా కన్నీళ్లతో 'రామో విగ్రవాన్ ధర్మః' అన్న వాక్యం మంత్రంలా పఠిస్తున్నాడు.

భద్రాచలం వేదికగా కళ్యాణోత్సవాలకు ఇది నాంది. రాబోయే రోజుల్లో పల్లకీ సేవలు, కల్యాణం, వాహనసేవలు వంటి మహోత్సవాలు భక్తుల భక్తిని మరింత ముద్రించనున్నాయి. ఈ దివ్య ఘట్టం దర్శించుకోవాలన్న ఆశయంతో వేలాదిమంది భక్తులు భద్రాచల పర్వతాన్ని మళ్ళీ మళ్ళీ దర్శించబోతున్నారు. ఎగిరే ధర్మధ్వజం, జపించు రామనామం, పులకించే హృదయం – ఇదే భద్రాచలంలో బ్రహ్మోత్సవ సారమూల్యం.

# గ్లోబల్ స్కూల్‌లో ధూమ్..ధామ్..

**ఆటపాటలతో దుమ్ము రేపిన చిన్నారులు..**

**అద్భుతంగా స్కూల్ డే కార్యక్రమం..**



**కూసుమంచి, ఏప్రిల్ 4, మహా:** చూడటానికి చిన్నారులే..కానీ డ్యాన్స్ లో దుమ్ము రేపారు.. పెద్దలను సైతం ఆకట్టుకున్నారు.. వారి చూడముచ్చటైన డ్యాన్స్ లతో తల్లిదండ్రులు మురిసిపోయారు.. అద్భుతమైన ప్రదర్శనతో చూసేవారు మంత్రముగ్ధులైయ్యారు.. వావ్ సూపర్ అంటూ తల్లిదండ్రులు కేరింతలు.. చప్పట్ల మారుమోతలతో గ్లోబుల్ స్కూల్ ఆవరణం దద్దరిల్లింది.. ఇదంతా సిటిలో జరిగిన ప్రోగ్రామ్ కాదు.. పల్లెటూరు లో జరిగిన స్కూల్ డే కార్యక్రమం.. కూసుమంచి మండలం కేంద్రంలోని గ్లోబుల్-రెయిన్ బో స్కూల్ లో శుక్రవారం స్కూల్ డే కార్యక్రమం కరస్పాండెంట్ మహ్మద్ ఇర్షాద్ ఆధ్వర్యంలో స్కూల్ డే కార్యక్రమం జరిగింది.

**గ్లోబల్ పాఠశాలలో స్కూల్ డే వేడుకలు**

కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ పాఠశాల వార్షికోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు కూరపాటి ప్రదీప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉన్నత చదువులే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలని... ఏకాగ్రత పట్టుదలతో చదివి పదవ తరగతిలో ప్రథమ శ్రేణిలో మార్కులు సాధించాలని సోమశేఖర శర్మ సూచించారు. ఈ వేడుకలలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల ఆటల పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.సినిమా పాటలకు విద్యార్థులు వేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి.పాఠశాల వార్షికోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. తమలో దాగి ఉన్న ప్రతిభను చూపి ఔరా అనిపించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ ఇర్షాద్ మాట్లడుతూ గత 15 సంవత్సరాలుగా దినాదినాభి వ్రద్ధి చెందుతూ విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించడంలో పురోగతిని సాధిస్తున్నామని అన్నారు. పట్టణ ప్రాంత పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తున్నామని, అందుకు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి విద్యను అందించాలనే సంకల్పంతో డిజిటల్ తరగతుల ప్రారంభించగా మంచి ఫలితాలు వస్తున్నాయనిస్తున్నారు. అలాగే విద్యార్థి భవిష్యత్తుకు చక్కటి కేతు చేతి రాత ఎంతో అవసరమని కరస్పాండెంట్ ఇర్షాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు కూరపాటి ప్రదీప్, ట్రస్మ జిల్లా అధ్యక్షుడు కాంతారావు, స్టేట్ జనరల్ సెక్రటరీ కె శశిధర్ రెడ్డి, జిల్లా ట్రెజరరీ వై నాచరయ్య, డివిజన్ ప్రెసిడెంట్ శివకృష్ణ, జిల్లా వైస్ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి, స్టేట్ మెంబర్ రామచంద్రయ్య, పాలేరు డివిజన్ సెక్రెటరీ బి శ్రీనివాస్, శ్రీకాంత్, సూరిబాబు, వి6 జిల్లా బ్యూరో ఇన్చార్జ ఖధీర్, దిశా బ్యూరో ఇంచార్జ్ సాగర్, నవతెలంగాణ బ్యూరో ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, జేవిఆర్ కాలేజ్ ప్రెసిడెంట్ రమేష్, కూసుమంచి మండల జర్నలిస్ట్ కమిటీ అధ్యక్షుడు పెండ్ర అంజయ్య, కోశాధికారి గరిణె నాగేశ్వరరావు, గ్లోబల్ స్కూల్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

